ఎన్నికల తాయిలాలు పట్టివేత

తిరుపతి క్రైం, మే 1, ప్రభాతవార్త

ఎయిర్ బైపాస్ రోడ్డు ఆర్‌డిఓ కార్యాలయం పక్కన ఓ రెసిడెన్సీలో నగదు, చీరలు పంపిణీ అవుతున్నాయన్న సమాచారంతో యూ నివర్శిటీ పోలీసులు దాడులు నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ 1 లక్ష 22 వేలు నగదును, 23000 విలువ చేసే చీరలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు సిఐ మురళీమోహన్ వెల్లడించారు. పట్టుకున్న నగదు చీరలు ట్రెజరీకి తరలించినట్లు తెలిపారు.

తిరుపతి - చిత్తూరు

పింఛన్ల పంపిణీ తనిఖీ చేసిన కలెక్టర్

రామచంద్రాపురం, మే 1 ప్రభాతవార్త:

సి.రామాపురంలో సామాజిక భద్రత పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడు మహేష్ కుమార్‌కు స్వయంగా ఆయన పించన్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, మంచానికే పరిమితమైన వారికి సచివాలయ సిబ్బంది వారి ఇంటి వద్దనే పించన్లు అందిస్తారని అన్నారు. డిబిటి ద్వారా పించన్లు లబ్దిదారుల ఖాతాల్లోకి పించన్ మొత్తాన్ని జమచేశామన్నారు. నగదు వారి ఖాతాల నుండి విత్ డ్రా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పిడి ప్రభావతి, ఎంపిడిఓ ప్రత్యూష, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభి 'నయా' సాఫ్ట్‌వేర్‌కు వైరస్ ..?

ఆరోపణల సుడిగుండంలో తిరుపతి వైకాపా అభ్యర్థి అభినయ్‌రెడ్డి !!

తిరుపతి, మే 1 ప్రభాతవార్త

ఆయన ఆహార్యం..మాటతీరు చూస్తే ఆయనలో ఓ సాత్వికుడు కన్పిస్తాడు. తిరుపతి వైకాపా కార్యకర్తలకు ఆయన ఓ యువరాజు.. ఎవరైనా సరే ఆయన మాట జవదాటరాదు.. అది పార్టీ వారైనా.. అధికారులైనా.. ఒకవేళ ఎవరైనా అతని మాట జవదాటినా, అతన్ని విమర్శించినా వారు అతని టార్గెట్ అవుతారు. వారికి చుక్కలు చూపేదాకా ఆయన అనుచరులు నిద్రపోరు.. ఆయనే తిరుపతి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి. తండ్రి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నుంచి రాజకీయ వారసత్వాన్ని అందుకున్న అభినయరెడ్డి కొత్త పోకడలతో తిరుపతిలో రాజకీయాలను శాసించాలనుకుంటున్నాడు. విభిన్న కులాలు, మతాలు, సంప్రదాయాల మేళవింపుగా ఉన్న తిరుపతి ఆధ్మాత్మిక నగరంలో అభినయరెడ్డి ప్రస్తుతం డిప్యూటి మేయర్‌గా ఉంటూ మేయర్ అధికారాలను కూడా తన హస్తగతం చేసుకుని కార్పోరేషన్‌లో తన మాటే శాసనంగా చేసుకున్నారని ఆయనపై పు ంకానుపు ంకాన్లుగా ఆరోపణలు ఉన్నాయి. అభివృద్ధి ముసుగులో ఆయన చేసిన అనేక స్కాముల్లో అధికారులు బలి అయినా ఆయనలో కొంచెం కూడా పశ్చాత్తాపం కన్పించదని అతని ప్రత్యర్థులే కాదు అతని సహచరులు కూడా అంటుంటారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ఎన్నికల స్కామ్‌గా నిలిచిన 34వేల దొంగ ఓట్ల చేరిక తిరుపతిలో అభినయరెడ్డి కనుసన్నల్లోనే జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికలో మెజార్టీ చూపడంతో పాటు ఈ ఎన్నికల్లో తమకు ఉపయోగపడేలా ముందస్తు ప్రణాళికలో భాగంగా దొంగ ఓట్ల చేర్పు విషయంలో ఆయన ముందుచూపుతో వ్యవహరించారనేది జగమెరిగిన సత్యం. కేవలం ఓ అసెంబ్లీ సెగ్మెంట్లో 34వేల ఓట్లను మార్పులు, చేర్పులతో తమకు అనుకూలమైన వారి పేర్లతో చేర్చడం అన్నది భారత ఎన్నికల చరిత్రలో మునుపెన్నడూ ఎరుగని పెద్దస్కామ్. ఈ స్కామ్‌లో అప్పటి మున్సిపల్ కమీషనర్, ఐఎఎస్ అధికారి గిరీషాతో పాటు 22మంది అధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారు.

కమీషనర్ లాగిన్‌లో యధేచ్ఛగా చొరబడి వైకాపా కార్యకర్తలు చేసిన అరాచకానికి 22మంది అధికారులు బలి అయ్యారు. వారందరూ విచారణాధికారులకు ఇచ్చిన స్టేట్‌మెంట్లలో తాము ఎవరి ప్రోద్బలంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డామో స్పష్టం చేసినా పోలీసు ఉన్నతాధికారులు దాన్ని బయట పెట్టలేని దీనస్థితిలో ఉన్నారు. ఇటు ఎస్పీ నుంచి అటు డిజిపి దాకా అందరూ ఈ విషయంలో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేకపోతున్నారు. అలాగే ఎన్నికల కమీషన్ కూడా దీనిపై సక్రమంగా స్పందించలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే దీనికి కారకులైన వారిపై ఎన్నికల కమీషన్ తీసుకునే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఆభయంతోనే తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక ప్రధానంగా అభివృద్ధి పేరిట తిరుపతిలో తాము చేసిందే అభివృద్ధి అనే ధోరణితో మాస్టర్ ప్లాన్ రోడ్లలో దాదాపు 4వేల కోట్ల స్కామ్‌కు తెరతీశారు. మున్సిపల్ కార్పోరేషన్‌లో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లపై సమావేశం ఏర్పరచి అందరినీ బలవంతంగా ఒప్పించి మాస్టర్ ప్లాన్ రోడ్లకు నిధులు మంజూరు చేయించారు. సుమారు 2,85,400చదరపు గజాల స్థలాన్ని మాస్టర్ ప్లాన్ రోడ్లకోసం సేకరించారు. వాస్తవానికి వ్యవసాయ భూమికి, నివాస ప్రాంతాల్లో సేకరించే భూములకు వేర్వేరు నష్టపరిహారం ధరలు ఉంటాయి. అదే వాణిజ్య పరమైన భూమి అయితే సాధారణ ధరలకు నాలుగు రెట్లు అదనంగా ఉంటుంది. తిరుపతిలో సేకరించిన భూమి దాదాపు 70శాతంకు పైగా వాణిజ్య పరమైన భూమిగా లెక్క తేల్చి అమాంతం నష్టపరిహారం మొత్తాన్ని నాలుగు రెట్లు పెంచేశారు. ఈ స్కామ్‌లో సుమారు 4వేల కోట్ల దాకా చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై ఎవరూ నోరు మెదపరు. 342 టిడిఆర్ బాండ్లను మున్సిపల్ కార్పోరేషన్ విడుదల చేసింది. ఈ బాండ్లను సంబంధిత వ్యక్తులు విక్రయించాలన్నా అది వైకాపా నేతల కనుసన్నల్లోనే జరగాలి. దాదాపు యాభైశాతానికి పైగా టిడిఆర్ బాండ్లు ఇప్పటికీ సంబంధిత వ్యక్తులకు చేరలేదు. దీనిపై ఎవరిని ప్రశ్నించినా తిట్లపురాణం అందుకుంటారు. ఇన్ని అంశాలకు తోడు ఇటీవల ఆయన ధోరణిపై తీవ్ర వ్యతిరేకతతో యాదవ సామాజిక వర్గానికి చెందిన అన్న రామచంద్రయాదవ్ తదితరులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. ఇదిలా ఉండగా కేవలం తమకు తాము చేర్చుకున్న దొంగ ఓట్లతోనే తమ విజయం తథ్యమని భ్రమల్లో ఉన్న వైకాపా నాయకులకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు సమిష్టిగా ప్రచారం చేస్తుండడం, బూత్ స్థాయిలో కష్టపడి పనిచేస్తుండడం మింగుడు పడడం లేదు. దీంతో తాము చేసిన అభివృద్ధిని, తాము చేయబోయే అభివృద్ధిని మరచిపోయి అభ్యర్థి అభినయ్‌రెడ్డి, ఆయన తండ్రి కరుణాకర్‌రెడ్డిలు ప్రత్యర్థులపై వ్యక్తిగత ఆరోపణలకు దిగజారారు. తరచూ అభినయరెడ్డి తన కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడుతూ తాను కొత్త సాఫ్ట్‌వేర్‌అని తనను అందరూ డౌన్‌లోడ్ చేసుకుంటే ఉపయోగపడతానని చెబుతుంటారు. నయా సాఫ్ట్‌వేర్‌కి అవినీతి ఆరోపణలు, పార్టీలో వ్యతిరేక పవనాలు అనే వైరస్ సోకి ఎదురీదుతున్నారు.

ఎన్నికల వేళ

భారీగా మద్యం పట్టివేత

ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో ఏకంగా 14,400 సీసాలు స్వాధీనం
పాండిచ్చేరి నుంచి నెల్లూరు వైపు వెళుతుండగా పట్టుకున్న ఎక్సైజ్

సార్వత్రిక ఎన్నికల సమయాన తడ చెక్‌పోస్టు వద్ద భారీగా మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో బుధవారం ఉదయం ఒక మినీ లారీలో 300 కేసుల మద్యం పట్టుబడింది. ఇందులో 14,400 సీసాల మద్యం సీసాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పాండిచ్చేరి నుంచి నెల్లూరు వైపు వెళుతుండగా తడ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న సెబ్ అధికారులు ఈ వాహనాన్ని కూడా తనిఖీ చేశారు. అందులో ఐస్ బాక్సులు తరలిస్తున్నట్లు నమ్మిస్తూ మధ్యలో మద్యం కేసులు ఉంచి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. నెల్లూరులోని ఒక రైస్ మిల్లుకు వీటిని చేరవేయాలని తనతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మినీ లారీ డ్రైవర్ చెప్పినట్లు సమాచారం. అతను కూడా లారీ యజమాని కాదని, యాక్టింగ్ డ్రైవర్‌గా ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే మద్యం సీసాల డంప్ ఏ రాజకీయ పార్టీది, ఏ నాయకుడిదన్నది మాత్రం స్పష్టం కాలేదు. స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సాయంత్రానికి తిరుపతి జిల్లా సెబ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఇది ఉమ్మడి నెల్లూరు జిల్లాకు తరలిపోతున్న మద్యమా లేక అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు చేరవేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది. పట్టుబడిన మద్యం విలువ 7 లక్షలా 42 వేల రూపాయలుగా లెక్కలు వేస్తున్నారు. అయితే పూర్తి వివరాలను ఎక్సైజ్ ఉన్నతాధికారులు అందించాల్సి ఉంది.

4న ముఖ్యమంత్రి జగన్ పలమనేరులో పర్యటన

పలమనేరు, మే 1, ప్రభాతవార్త:

పలమనేరులో ఈనెల 4న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారని పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి డా.వెంకటేగౌడా తెలిపారు. ఈ నెల 13 జరగనున్న ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనలు జరుగుతున్నాయని ఈ క్రమంలో పలమనేరుకు ఈనెల 4న ఆయన పర్యటించనున్నారని ఆయన కార్యక్రమాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజాలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ వాసు, ఎంపిపి రెడ్డెప్ప, నాయకులు పాల్గొన్నారు.

హలో లోకేష్ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

చంద్రగిరి, మే 1 ప్రభాతవార్త:

చంద్రగిరి బైపాస్‌కు సమీపంలో అగరాల వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం నిర్వహించతలపెట్టిన హలో లోకేష్ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో సుమారు 10 వేల మంది యువతీ యువకులతో లోకేష్ నిర్వహించే ఈ కార్యక్రమంలో యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుతారని ఆయన అన్నారు.

రెండుసార్లు గెలిచి

కనుమరుగైన ఎమ్మెల్యే...!

కొల్లగొట్టి ఒంగోలుకు మకాం : పులివర్తి నాని

స్వాగతం పలుకుతున్న ప్రజలు

ఎర్రావారిపాళెం, మే 1 ప్రభాతవార్త

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలచి మండల అభివృద్ధిని గురించి పట్టించుకోకుండా కోట్లు కొల్లగొట్టి ఒంగోలుకు మకాం మార్చారని చంద్రగిరి నియోజకవర్గ తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. బుధవారం ఎర్రావారిపాళెంలో జరిగిన బహిరంగ సభకు పులివర్తి నాని, ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావులు హాజరయ్యారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రసంగిస్తూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు తన కుమారినికి ఓట్లు వేయాలని గడప గడపకూ తిరుగుతున్నారన్నారనీ, నియోజకవర్గంలో ఏమి చేశారని ఓట్లు అడగటానికి వస్తున్నారని ప్రశ్నించారు. శేషాచల అడవిలో మిగిలివున్న ఎర్రచందనం కోసం గెలిపించాలా, మఠం భూములు కబ్జా చేసేందుకాని విమర్శించారు. ఇసుక, ఎర్రమట్టి, తరలించి కోట్లు సంపాదించుకోవడానికాని నూటిగా ప్రశ్నించారు. ప్రజలు మరోసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు. తలకోనను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తానన్నారు. భాకరాపేట నుంచి యలమంద వరకు డబుల్‌రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. యువతకు చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రసంగిస్తూ వైకాపా ప్రభుత్వ విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ అంధకారంలోకి నెట్టబడిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌రెడ్డి తీసుకొచ్చిన భూహక్కు చట్టం వల్ల సామాన్య ప్రజలు భూమిని కోల్పోవలసి వస్తుందన్నారు. హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న సిఎం జగన్ను ప్రజలు ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇకపోతే ఎర్రావారిపాళెంలో తాగు, సాగునీటి సమస్య జఠిలంగా ఉందనీ, దీన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన తమను ఎర్రావారిపాళెం మండల ప్రజల ఆశీర్వాదించాలని ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.

చినుకు లేక ఎండుతున్న వేరుశనగ

వెంకటగిరి, మే 1, ప్రభాతవార్త:

దేశానికి రైతే వెన్నుముక అయితే ప్రస్తుత పరిస్థితులల్లో రైతు నడ్డి విరిగి అప్పులు ఊబిలో కురుకోని పోతున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందే తప్ప అదుకోనేందుకు మాత్రం అభయ హస్తం ఇవ్వడం లేదని అన్నాదాతాలు ఆర్తనాదాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతలల్లో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వెంకటగిరి సబ్ డివిజన్‌లోని వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, సైదాపూరం మండాలల్లో సుమారు 480 హెక్టర్‌ల్లో రైతులు వేరుశనగ పంటను సాగు చేస్తున్నారు. అయితే ఎఫ్రిల్ నెల నుంచి భానుడి తీవ్ర రుపం దాల్చడంతో మొట్ట పంటలు ఎండు ముఖం పడుతున్నాయి. దీనికి తో గ్రామీణ ప్రాంతలల్లో వ్యవసాయ సాగుకు ఇవ్వవల్సిన విద్యుత్ కోత తరచుగా విదించడంతో అధిక వడ్డీలకు అప్పులు చేసి శ్రమించి సాగు చేస్తున్న

ఎండుముఖం పట్టిన వేరుశనగ సాగు

వేరుశనగ పంట కళ్ళు ముందే ఎండు పోవడంతో అన్నాదాతులు కన్నీరుమున్నీరై ఆవేదనతో కుమిలిపోతున్నారు. ప్రతి సంవత్సరంలో రైతులకు మిగిలే దుఖంతోపాటు కన్నీళ్ళు తప్ప ఎమీ మిగలడం లేదని వాపోతున్నారు. భూగర్భజలాలు అడుగంటి పోవడం ఒకట్టైతే వేసవి ఎండలు మండుతున్నడటంతో పచ్చని పోలాలు ,రైతులు సాగు చేస్తున్న పంటలు సైతం ఎండి పోతున్నాయి. వెంకటగిరి మండంలోని సూమారు 600 ఎకరాలల్లో వేరుశనగ పంట రైతులు సాగు చేయగా అందులో 20 శాతం పంట ఎండు ముఖం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదిక ఉష్ణోగ్రతలు వల్ల అరితడి పంటలు సాగు చేస్తే పంటలు భీడు భూములు గా మారుతున్న ప్రభుత్వం పాలకులు పట్టించుకోక పోవడం దారుణం అని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇది రైతుల ప్రభుత్వం అని ప్రకటనలు తప్ప అవి అచారణ సాద్యం కావడం లేదని విమర్శులు అధికంగా వినిపిస్తున్నాయి.

ప్రపంచ వేదవిజ్ఞాన కేంద్రంగా ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం

వేదసమ్మేళనం సదస్సులో టిటిడి ఈఓ ధర్మారెడ్డి

తిరుమల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి:

వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వేదాలు, ఆధునిక శాస్త్రాలను మిళితం చేయాల్సిన అవసరం ఉందని టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి అన్నారు. మానవజాతి శ్రేయస్సు కోసం వేద, ఆధునిక శాస్త్రాలను అధ్యయనం చేయాలన్నారు. ఆధునిక శాస్త్రాలను వేదశాస్త్రాలను కలపడం ద్వారా పరిమితులకు మించి, వినూత్న ఆవిష్కరణలను తీసుకురావడానికి ఈ సమ్మేళనం ఒక వేదికగా పని చేయాలని ఆకాంక్షించారు. శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ, భారతీయ విజ్ఞాన వ్యవస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో నాలుగురోజుల విజ్ఞాన సమ్మేళనం బుధవారం ప్రారంభమైంది. ప్రపంచ వేదవిజ్ఞానకేంద్రంగా శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం తయారవుతుందన్నారు. ఈ సమ్మేళనంలో టిటిడిఈఓ ఏవి ధర్మారెడ్డి ,ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, డీన్‌లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

గురుపేర్చికి అంకురార్పణ

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద బుధవారం రాత్రి గురువారం నిర్వహించే గురుపేర్చి కార్యక్రమాలకు అంకురార్పణ గావించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అంకురార్పణ నిర్వహించారు. ప్రతి ఏడాది గురువు రాశి మారే సమయంలో ఇక్కడ విశేష పూజలు, అభిషేకాలు, అలంకారాలుల నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో ఈ ఏడాది ధార్మిక కార్యక్రమాలను మరి కొంత పెంచారు. బుధవారం సాయంత్రం ఆలయ ఆవరణలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద అంకుర్పారణ, వాస్తు శాంతి, కలశ స్థాపన పూర్ణాహుతి, హోమాలు, నైవేద్యాలు జరిపి దీపారాధన నిర్వహించారు. ఈ ఏడాది గురు గ్రహం మేషరాశి నుంచి వృషభరాశిలోకి ప్రవేశించు శుభ సందర్భంగా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద విశేష పూజలు శత శంఖాభిషేకాలు నిర్వహించనున్నారు. ఇందుకు విస్తృతస్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9గంటల నుంచి ఆలయంలో సంకల్ప పూజలతో ప్రారంభం కానున్నాయి. సాయంత్రం విశేషంగా చందనాలంకారం, రాత్రి పురవీధుల్లో గురుదక్షిణామూర్తి గ్రామోత్సవం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఇఓ వియస్ నాగేశ్వరరావు తెలిపారు.

ఇరు వర్గాలపై కేసులు నమోదు -పలువురు అనుమానితుల విచారణ

సదుం మే 1 ప్రభాతవార్త

సోమవారం పుంగనూరు బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ సదుం మండలంలో పర్యటించినప్పుడు జరిగిన సంఘటనలపై సదుం పోలీసులు నాలుగు కేసులు నమోదు చేశారు. గత నెల 29న మండలంలో ఆయన తన పార్టీ ప్రచారానికి వచ్చారు. చిలకపాటివారిపల్లెలో భోజనాలు చేసిన అనంతరం ఆయన నేరుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామమైన యర్రాతివారిపల్లెకు వెళ్లారు. అక్కడ మంత్రి సమీప బందువు వేణుగోపాల్‌రెడ్డి తారసపడి ప్రచారానికి మీకు అనుమతి ఉంటే చూపమని అడిగారు. అయితే రామచంద్రయాదవ్ నువ్వెవరు నీకేమి సంబందం అని నిలబెట్టి అడిగాడు. అడిగిన సమయంలో ఒకరికొకరు వాదించుకోగా రామచంద్రయాదవ్ మనుషులు వెంటనే వేణుపై రాళ్లతో దాడి చేశారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామంలోని అందరు వెళ్లి నిలదీశారు. ఈక్రమంలో ఇరు వర్గాలు రాళ్లతో దాడులు చేసుకున్నాయి. అందులో పోలీసులకు కూడా రాళ్లదెబ్బలు తగిలాయి. పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. వెంటనే అక్కడినుంచి అందరిని తరిమివేశారు. అనంతరం రామచంద్రయాదవ్ గొడ్లవారిపల్లెకువెళి ప్రసంగిస్తుండగా వేణుగోపాల్‌రెడ్డిపై దాడి జరిగిన విషయం అందరికి తెలిసిపోవడంతో రామచంద్రయాదవ్‌ను పలువురు నిలదీశారు. దీనితో ఆయన తన అనుచరగణంతో వాహనాలతో సహా సదుం పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వచ్చారు. వైకాపా నాయకులు కార్యకర్తలుతండోప తండోలుగా స్టేషన్ వద్దకు చేరుకున్నారు. గాయపడిన వేణుగోపాల్‌రెడ్డిని పలువురు పరామర్శించారు. పోలీసుస్టేషన్‌లోనే చికిత్స అందించారు. దీనితో పోలీసులు రామచంద్రయాదవ్ సహా అందరిని లోపల పెట్టి తలుపులకు గడియ వేశారు. ఆసమయంలో కోపోద్రిక్తులైన వారు యాదవ్‌ప్రచార వాహనాలకు నిప్పుపెట్టారు. వెంటనే పోలీసులు నీళ్లు పోసి ఆర్పివేశారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అందరిని సముదాయించి పంపేశారు. రామచంద్రయాదవ్ కావాలనే సదుంలో ఇలా గలాటాలు చేసి ప్రచారం చేసుకోవాలని ఇలా చేస్తున్నాడని అందరు సంయమనం పాటించాలని ఆయన నిలువరించారు. అదే రోజురాత్రి ఎస్పీ మణికంఠ, అనంతరం డీఐజీ అమ్మిరెడ్డిలు వచ్చి వివరాలు సేకరించారు. ఈ ఘటనలపై మంగళవారం డీఐజీ, ఎస్పీలు ఘటనాస్థలాలను సందర్శించారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించి సంఘటనలను బేరీజు వేసుకున్నారు. అయితే వీటిపై అటు రామచంద్రయాదవ్ కాని, వైకాపా నాయకులు కాని ఎటువంటి కేసులు పెట్టకుండా ఇళ్లకు వెళ్లిపోయారు. సదుంలో అలజడులకు దాడులకు కారణమైన వారిని గుర్తించి కేసులునమోదుచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో రామచంద్రయాదవ్‌పై క్రైంనెంబరు.61-2024 అండర్ సెక్షన్ 341,332,353, ఆర్‌డబ్లు 34 ఐపీసీ కింద రామచంద్రయాదవ్, భరత్‌కుమార్, ఆనందరెడ్డి, పరదేశి, వెంకటేశ్, ఓంప్రకాష్, శివకుమార్, కైఫ్, ప్రసాద్‌లపై ఒక కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఎస్ఐ మారుతి ఇచ్చిన ఫిర్యాదుమేరకు క్రైంనెంబరు 62లో సెక్షన్లు 147,148,341,332,353,324,307,109 కింద మరో కేసులో బోడే రామచంద్రయాదవ్, అన్నారెడ్డి, రమేష్‌యాదవ్, అనిల్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, హరినాద్‌రెడ్డి, భరత్‌కుమార్, పరదేశి, వెంకటేష్, ఓంప్రకాష్, శివకుమార్, విశ్వనాథ్, లోకనాథం మరికొందరిపైన మరో కేసు నమోదుచేశారు. అదేవిధంగా ఏఎస్ఐ షామిర్ ఫిర్యాదు మేరకు క్రైం నెంబరు.63, లో 147, 148, 324,305,427 సెక్షన్ల కింద ఎస్.రమణ, ఆవులమణి, వెంకటరమణ, గురుమూర్తి, మనోహర్ మరి కొందరిపైన ఒక కేసు నమోదు చేయగా

ఫైల్‌ఫోటో

క్రైంనెంబరు 64కింద ఎస్ఐ మారుతి పిర్యాదు మేరకు 435,427 సెక్షన్ల కింద హరి, వంశీ, గురుమూర్తి, జావిద్, రమేష్ మరి కొందరిపైన మరో కేసు నమోదు చేశారు. ఈవిధంగా ఒక సంఘటనపై నాలుగు కేసులు నమోదు చేయగా కొంత మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న సదుం మండలంలో ఒక్కసారిగా అలజడులు జరగడంతో అందరు విస్తుపోతున్నారు. రామచంద్రయాదవ్‌కు యర్రాతివారిపల్లెకు వెళ్లేందుకు అనుమతి లేదని ఎస్పీ మణికంఠ తెలిపారు. రామచంద్రయాదవ్ అటువైపు వెళ్లకపోయి ఉంటే ఈసమస్యలు వచ్చేవేకావని ప్రజలు వాపోతున్నారు. తమ బిడ్డలపైన అకారణంగా కేసులు నమోదు అవుతన్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.

కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయాన్ని రాతికట్టడాలతో నిర్మిస్తాం

– ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మే 1 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మించి భక్తుల మనోభావాలను గౌరవిస్తామని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ అభివృద్ధిపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో ఆలయ అభివృద్ధికి 20లక్షలు కేటాయించారన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఆలయ పునర్నిర్మాణం పేరిట ఆలయాన్ని కూల్చేశారన్నారు. పూర్తి రాతితో ఆలయాన్ని నిర్మిస్తామని చెప్పి సిమెంటుతో నాసిరకం పనులు చేపట్టారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో రాగానే అమ్మవారి ఆలయం, శ్రీ ముత్తుమారెమ్మ, శ్రీ వినాయక ఆలయాలను రాతి కట్టడాలతో నిర్మిస్తామన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాతపేట పెద్దబావిని, జలధిబావిలను పునర్నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఛైర్మన్లు ఆర్ఆర్ రవి, బిఎంకె రవిచంద్ర, కౌన్సిలర్లు జిమ్‌దాము, వేలు, నేతలు మంజు, ప్రతాప్, బుజ్జి,మునెప్ప, సతీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ..చంద్రబాబు..పవన్ చిత్రాలకు పాలాభిషేకం

కుప్పం, మే 1 ప్రభాతవార్త

ప్రజాగళం పేరిట ఎన్డీయే ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల టిడిపి అధ్య క్షుడు ప్రేమ్‌కుమార్ అధ్వర్యంలో ప్రధాని మోడీ, ప్రతిపక్ష నేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ చిత్రాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, అన్ని వర్గాల బ్రతుకులు మారేలా మేనిఫెస్టోను తీసుకురావడం హర్షణీయమన్నారు. రాష్ట్ర దశ,దిశలను ఎన్డీయే ప్రభుత్వం మార్చు తుందన్నారు. చంద్రబాబు సిఎం కాగానే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తారన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి సాంబశివం, నేతలు రామచంద్ర, పార్థసారథి, సుబ్బు, దామోదర్, మోహన్,సుధాకర్, రమేష్, చంద్ర, రాజ్‌కుమార్, నాగార్జున, వెంకటేష్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంల కేటాయింపుపై అవగాహన

కుప్పంరూరల్, మే 1 ప్రభాతవార్త

ఇవిఎం మిషన్ల కేటాయింపుపై బుధవారం కుప్పం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పక్షాలకు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ర్యాండమైజ్‌గా ఇవిఎం మెషీన్లను కేటాయి స్తామన్నారు. ఒకే పేజీలో అభ్యర్థుల వివరాలు ఇవిఎంలో పొందుపరచడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల పేర్లు, పార్టీ గుర్తులు ఉంటాయన్నారు. తహశీల్దార్ హరికుమార్, డిటిలు దేవరాజు, రెడ్డెప్ప పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 3వ తరగతికి దరఖాస్తులు

చిత్తూరు, మే 1 ప్రభాతవార్త: ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి 3వ తరగతి(ఆంగ్ల మాద్యమం)ప్రవేశం కోసం గిరిజన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎస్.ముర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లాలో 10 గిరిజన సంక్షేమ పాఠశాలలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. చిత్తూరు, తిరుపతి, పుంగనూరులో బాలికలకు, శ్రీకాళహస్తి, పుత్తూరు, బంగారుపాళ్యం, రామకుప్పం, మదనపల్లె, పీలేరు, తంబళ్ళపల్లెలో బాలురకు 2024-25 విద్యా సంవత్సరానికి మూడవ తరగతి ఆంగ్ల మాద్యమం ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థులుమే1నుండి20వరకు సంబందిత గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్‌కు ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రతి గిరిజన సంక్షేమ పాఠశా లలో 3వతర గతికి 40 సీట్లు మాత్రమే ఉంటుందని అందులో ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బిసిలకు 2, ఓసి లకు 1కేటాయించడంజరుగుతుందన్నారు. వివరాలకోస9490957021కుసంప్రదించాలనిఆయనసూచించారు .

23 శాతం పెన్షన్ల పంపిణీ

చిత్తూరు, మే 1, ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాలో సామాజిక పెన్షన్ల పంపిణీ మొదటి రోజు అయిన బుధవారం 22.99 శాతం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,72,867 మందికి సామాజిక పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా మొదటి రోజు 62,735 మందికి సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.

పెన్షన్ల పంపిణీని పరిశీలించిన కమీషనర్

చిత్తూరు, మే 1, ప్రభాతవార్త: సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాని బుధవారం నగర కమీషనర్ డా.జే.అరుణ పర్యవేక్షించారు. బుధవారం ఉదయం కమీషనర్ డా.కే.అరుణ చిత్తూరు నగరం పరిధిలోని 33,34 డివిజన్ పరిధిలో పెన్షన్లు పంపిణీ తీరును పరిశీలించారు. ఆమె లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షను నగదును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో 16,627 లబ్ధిదారులు ఉండగా అందులో 11,587 పెన్షన్లను డిపిటి విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన 5040 లబ్దిదారులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ నగదు అదించామన్నారు.

తమిళ సిపీ హీరో అజిత్ జన్మదిన వేడుకలు

చిత్తూరురూరల్, మే 1 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం, నిరాశ్రయుల వసతి గృహంలో బుధ వారం తమిళ సినీ హీరో అజిత్ జన్మదిన వేడుకలను ఆయ న అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో సేదతీరుతున్న నిరాశ్రయులకు అన్న దానం చేసారు. ఈ కార్యక్రమంలో అజిత్ అభిమానులు వీరం వినోద్, ఆకాశ్, నాని, అభిమానులతో పాటు నిరాశ్రయుల వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా బండకాడపల్లె వాసులు టీడీపీలో చేరిక

యర్రావారిపాలెం, మే 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండకాడపల్లెలో మంగళవారం వైకాపా నేతలు చంద్రగిరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినాని సమక్షంలో తెలు గుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సిద్దయ్య, రెడ్డెప్పరెడ్డి, సుబ్రమణ్యం, హరికృష్ణ,సురేంద్ర,శబ రి, రెడ్డెప్పరెడ్డి, ప్రవీణ్, మదురవాణి,కావమ్మ, వెంకట రమణ, మాజీ వాలంటీరు నవీన్‌లకుఆయనకండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

పూడ్చివేయబడుతున్న కుంట

పాకాల, మే 1, ప్రభాతవార్త

పాకాల దామలచెరువు రోడ్డు రైల్వే బ్రిడ్జి మలుపులో ఉన్న నీటి కుంటని మొరవను తొవ్వేసి గత రెండు మూడు నెలల నుంచి పాత భవన వ్యర్థాలతో నింపబడు తున్నది. ఇప్పటికే కరణం చెరువు నుంచి ఈ గుంటకు వచ్చే నీటి పరివాహక కాలువని పూర్చి వేసారు. ప్రస్తుతం ఉన్న కుంటను కూడా పూడ్చివేస్తున్నారు. ఈ కుంట కింద వ్యవసాయం చేసే ఆయకట్టు దారులు బోరు బావులలో నీటి లభ్యత తగ్గిపోతుందని వాపోతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఆయకట్టుదారులు కోరుతున్నారు.

తెలుగుదేశంను ఆదరించండి

బంగారుపాళ్యం, మే 1 ప్రభాతవార్త:

జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను బలర చాలని చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకె.బాబు కోరారు. బుధవారం సాయంరతం బంగారుపాళ్యం అంబేద్కర్ విగ్రహానికి నివాలర్పించి దళితవాడకు ర్యాలీగా వెళ్ళారు. ఈసందర్భంగా దళితవాడ ప్రజల నుద్దేశించి అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి మానిపెస్టో తయారు చేసిందన్నారు. ప్రతి ఇక్కరూ ఈఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని క ఓరారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్ఈ.జయప్రకాష్, కార్యదర్శి జనార్దన్ గౌడ్ నాయకులు రామచంద్ర, దేవయ్య, నవీన్, లాసర్‌ఖాన్, రాధాకృష్ణ, లోకనాధనాయుడు, కమలనాధరెడ్డి, కోకా ప్రకాష్, జాకీర్ పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్రపాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి.కుమార్‌రాజా

బంగారుపాళ్యం, మే 1 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధివ సాధ్యమని రాష్ట్రపాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి.కుమార్‌రాజా అన్నారు. బుధవారం వైకాపా అభ్యర్థులు గెలుపుకోసం బలిజపల్లె, బందార్లపల్లె, జయంతి, పాలకమాకులపల్లె మొగిలివారిపల్లె గ్రామా ల్లో ప్రచారాలు చేపట్టారు. వైకాపా ప్రవేశపెట్టిన మ్యానిపెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిం చారు. అమలు చేయడానికి సాధ్యంకానీ హామీలను ఎన్డీఏ కూటమి ప్రకటించిందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతమ్మ, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ దొరస్వామి పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

కుప్పంరూరల్, మే 1 ప్రభాతవార్త ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను బుధవారం కుప్పంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కార్మిక భవనం వద్ద నుంచి ప్రైవేట్ మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్స్, టైర్ వర్కర్స్ యూనియన్ కార్మికులు బస్టాండు వరకు ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో ముందుకుసాగాలని కోరారు. వీరి ర్యాలీకి కార్మిక నేత రంగయ్య సంఘీభావం పలికారు. కార్యక్రమంలో సలామత్, ఇస్మాయిల్ ఖాన్, హరి, నాగరాజన్, శివశంకర్,రమణ స్వామి, మునాఫ్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అమ్మ చెప్పిందని...!

–అన్నదానం చేస్తున్న యువకుడు

చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త

పెద్దలు మరణిస్తే వారి ఆస్తుల కోసం తగువులాడే బిడ్డలను చూస్తున్నాం...అయితే అమ్మ చెప్పిందని వేలాది మందికి అన్నం పెడుతున్నాడా యువ కుడు...యేటా జాతరలో అందరినీ పిలిచి మరీ కడుపు నిండా అన్నంపెట్టేదా మాతృమూర్తి...ఆమె తనువు చాలించిన తర్వాత ఆ బాధ్యతను కుమారుడు రెడ్డిప్రసాద్ చేపట్టాడు. ఎక్కడ వున్నా జాతరకు వచ్చి భక్తులకు అన్నం పెట్టి అతని ఇంటి పేరు ' భోజనాల ' సార్థకం చేసుకొంటున్నాడతను...స్థానికంగా సాయిఉషా ఫోటో స్టుడియోను నిర్వహిస్తున్న భోజనాల రెడ్డిప్రసాద్ ప్రతి గంగజాతరలోనూ భక్తులకు అన్నదానం చేస్తున్నాడు. రెడ్డిప్రసాద్ ఆధ్వర్యంలో నడివీధి గంగమ్మను దర్శించుకొన్న వందలాది మంది ఆకలి బాధను తీర్చుకొన్నారు. అన్నం పెట్టిన రెడ్డిప్రసాద్‌ను దీవించి, అతని తల్లిని గుర్తు తెచ్చుకొంటున్నారు.

రాష్ట్రానికి పూర్వవైభవం బాబుతోనే సాధ్యం

–చల్లా రామచంద్రారెడ్డి

పుంగనూరు, మే1, ప్రభాతవార్త

జగన్ పరిపాలనలలో పూర్తిగా అప్పులలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి చంద్రబాబునా యుడు మళ్ళీ అధికారంలోనికి రావడంతోనే సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆయనకు మండలంలోని రాగానిపల్లి పంచాయతీ కేంద్రంలో ప్రజల నుంచి ఘనంగా స్వాగతం లభించింది. ఈసందర్భంగా ప్రజలు ఆయనను నిలువెత్తు మాలలతో స్వా గతించారు. ఆయనతో పాటూ తెలుగుదేశం నాయకుడు ఆర్వీటిబాబు, జనసేన నాయకులు రమణతో పాటూ పలువురికి కూడా పెద్దఎత్తున స్వాగతం లభించింది. .కార్యక్రమంలో పోలీస్‌గిరి, బాలినేని కవిత, నాయకులు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమికి ఓటమి,గుణపాఠం తప్పదు

–మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు, మే1, ప్రభాతవార్త

కూటమి పేరుతో చిందులు వేస్తున్న దేశం, జనసేన పార్టీలకు ఓటమితో పాటూ ప్రజలు గుణపాఠం నేర్పుతారని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని బ్రాహ్మణవీధి, ఏవిరావ్‌వీధి, హైస్కూలు వీధి, కోనేటివీధిలతో పాటూ మండలంలోని నెక్కొంది పంచాయతీలో పర్యటించారు. ఈసందర్భంగా అలసాపురం రమణ, షాజహాన్‌బాషాలతో పాటూ పలువురిని ఆయన పార్టీలోనికి ఆహ్వానించారు. నూతన కాల్వ శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డిలు మాట్లాడుతూ సిఎం జగన్ రైతు పక్షపాతంతో పాటూ పుంగనూరులో మంత్రిపెద్దిరెడ్డి అందించిన ప్రగతి హర్షణీయమన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏనియోజకవర్గంలోనూ దేశం, జనసేన మేనిఫెస్టోను తీసుకోవడానికి ఆపార్టీనాయకులే అంగీకరించడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, వెంకటరెడ్డియాదవ్, ఆర్టీసి యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, అము మ్మ, తులసమ్మ, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో కోదండరాములవారు ఊరేగింపు

కార్వేటినగరం, మే 1 ప్రభాతవార్త:

తిరుమల-తిరుపతి దేవస్థాన ఆధ్వర్యంలో కార్వేటినగరంలో నిర్వహిస్తున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయం లో బుధవారం వైభవంగా వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారిజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపారు. శుద్ధి, తోమాలసేవ నిర్వహించారు. భక్తులకు సర్వదర్శనం కల్పించారు. మద్యాహ్నం 2.30 నుండి 3.30 వరకు స్వామవార్లకు పాలు, పెరుగు, చందనం, పసుపు, కుంకుమ ,నారికేళాలతో స్నపన తిరుమంజన కార్యక్రమం నిర్వహించారు. 4.30 నుండి 5.30 వరకు మంత్రోచ్చారణల మధ్య ఆస్థానం జరిపారు. సాయంత్రం అలంకార మండపంలో స్వామివార్లను పట్టువస్త్రాలు, ఆభరణాలు, పువ్వులతో అలంకరించి పురవీధుల్లో శ్రీకృష్ణుడు, కోదండరాముల స్వామివార్లను కోలాటాల నడుమ ఊరేగించారు. భక్తులు టెంకాయ, కర్పూర హారతులిచ్చారు. రాత్రి స్వామివారిని ఏకాంతసేవలో పవళింపజేశారు. కార్యక్రమంలో ఎఇఒ పార్థసారథి, సూపర్‌డెంట్ సోమశేఖర్, ఆలయాధికారి సురేష్, షరాబ్, బాబుసురేష్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

పార్సిల్ లారీలతో తరచూ స్థంభిస్తున్న ట్రాఫిక్

వెంకటగిరి మే 1 ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రధాన కూడలల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్సిల్ లారీలు రోడ్డు మధ్యలో నిలిపి సరుకులు వస్తువులు షాపులకు సరఫరా చేయడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయంగా మారి వాహన చోదకులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. నెల్లూరు.తిరుపతి నుంచి అక్రమ బియ్యం, నిత్యావసర సరకులను అక్రమంగా ఎలాంటి పన్నులు చెల్లించకుండా లారీ వెంకటగిరిలోని మెయిన్ రోడ్డుల్లో గంటలు తరబడి నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్యలు వెంకటగిరి మరింతగా పెరిగి పోతుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు చొరవ తీసుకోని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల విత్తనాలు పంపిణి

–కేవికే అధిపతి డాక్టర్ బిజి రాజులు

వెంకటగిరి, మే 1 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సాయం చేసేందుకు కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి శాస్త్రవేత్త డాక్టర్ బిజి రాజులు మంగళవారం మండలంలోని లాలపేట,మొక్కలపాడు,చెలికంపాడు,మన్నెగుంట,బోప్పపూరం, తదితర ప్రాంతలల్లో సాగు చేస్తున్న రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణి చేశారు. ఇంకా తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు వచ్చే విధంగా రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఉద్యాన వన శాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకోంటే మంచి దిగుబడులు వస్తాయని వివరించారు. రైతులు 90 శాతం రాయితీతో కూరగాయల విత్తనాలు కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు.

తడలో మేడే వేడుకలు

తడ, మే 1 ప్రభాతవార్త

కార్మిక దినోత్సవం మేడేని బుధవారం తడలో ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ నాయకుల ఆధ్వర్యా న పలు అనుబంధ సంఘాలు ఎర్రజెండాలు చేతబట్టి నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బజారు సెంటర్‌లో జెండాను ఎగురవేశారు. ఆటో కార్మికులు కూరగాయలు, పండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తడ పరిసర ప్రాంతాల్లోని పలు పరిశ్రమలలో కూడా కార్మికులు మేడే జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్నాసిస్ పోస్టర్ ఆవిష్కరణ

కోట, మే 1 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీ రింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం గ్నాసిస్ పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి,హెచ్ఓడి విక్రమ్‌కుమార్, అధ్యా పకులు ఆవిష్కరించారు. ఈ నెల 3వ తేదీన గ్నాసిస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డైరెక్టర్ విజయ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందులో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐఎస్‌టిఇ స్టుడెంట్ చాప్టర్‌ను నిర్వహించనున్నట్లు ఫ్యాకల్టీ సలహాదారులు శ్రీనివాసులు తెలిపారు. ఈ డాక్టర్ శ్రీహరిరెడ్డి, మురళీకృష్ణ, విజయశేఖర్, నాగేంద్ర, ఉదయ్‌కుమార్, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

3వ తేదీలోగా ఇంటింటికి ఓటరు స్లిప్పులు

కోట, మే 1 ప్రభాతవార్త

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల కోడ్‌ను ఖచ్చితంగా పాటించాలని తహశీల్దార్ నాగరాజన్‌రావు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీలోగా బిఎల్ఓలు కోట మండలంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఓటర్లకు స్లిప్పులు ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. అయితే రాజకీయ పార్టీల వారు గుర్తులు, రంగులు, పేర్లు లేకుండా స్లిప్పులు ఇచ్చుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఉండాలని సూచించారు. ఓటర్లను తరలించేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కోట, మే 1 ప్రభాతవార్త

సిఐటియు ఆటో కార్మికులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మే డే సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద సిఐటియు నాయకులు జెండా ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాస్కర్, శేషయ్య, గౌరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశానికి మేలు

కోట, మే 1 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి మేలు జరుగుతుందని పిసిసి సభ్యులు బాలసుధాకర్ అన్నారు. ఆయన బుధవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కలెక్టర్ కొప్పుల రాజు నెల్లూరు జిల్లాకు అందించిన సేవలను గుర్తు చేశారు. అక్షరాస్యత ఉద్యమంతో 70 వేల మంది పాల్గొనేటట్లు చేశారని, అదే స్ఫూర్తితో ఆయన ఎంపీగా గెలిచిన అనంతరం సేవలు అందిస్తారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. దాచుకో దోచుకో అనే రీతిలో ఐదేళ్ల పాలన కొనసాగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

ఆటో కార్మికులకు అండగా ఉంటా

నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

వెంటగిరి టౌన్, మే 1, ప్రభాతవార్త

ఆటో కార్మికులకు అండగా ఉంటానని వైసిపి జిల్లా అధ్యక్షులు అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. మేడే సందర్భంగా నేదురఉమల్లి నివాస గృహంలో రాంకుమార్ రెడ్డిని ఆటో కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా సిఎం జగన్మోహన్ రెడ్డి ఆటో డ్రైవర్లకు 10000 రూపాయిలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆటో కార్మికుల అభ్యున్నతే ప్రభుత్వాలు లక్ష్యమని తెలిపారు. ఆటో కార్మికులకు తాను కూడా అండగా ఉంటానని చెప్పారు. ఆటో కార్మికులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. అందరికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, వైసిపి నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, దొంతు బాలకృష్ణ, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో ఘనంగా మే డే వేడుకలు

వెంకటగిరి టౌన్, మే 1 ప్రభాతవార్త

వెంకటగిరిలో మే డే వేడుకలను కార్మికులు ఘనం గా నిర్వహిం చారు. మున్సిపల్ కార్యాల యం వద్ద ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాన్ ఎర్ర జెండాను ఎగరవేసి కేక్ కట్ చేశారు. వివి రమణ య్య ఎర్ర జెండాను ఎగరవేసి మే డే వేడుకలు నిర్వహించారు. ఆర్టీసి డిపో, రైల్వే స్టేషన్ అంగన్‌వాడి కేంద్రాల వద్ద జెండాలను ఎగురవే సారు. ఘనంగా మే డే వేడుకలను కార్మికులు నిర్వహించారు.

నేదురుమల్లి కుటుంబం అండగా ఉంటుందని భరోసా

వెంకటగిరి టౌన్, మే 1, ప్రభాతవార్త

నేదురుమల్లి కుటుంబం అండగా ఉంటుందని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. పట్టణంలోని పలు కుటుంబాల వారిని ఆమె పరామర్శించి అండగా ఉంటానని తెలిపారు. బద్రి ప్రభాకర్ రావు, కోన వెంకటేశ్వర్లు, న్యాయవాది ఎల్ కోటేశ్వర రావు అత్తమామలను ఆమె పరామర్శించారు. అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు అండగా ఉంటుందని ఆమె వారికి భరోసా ఇచ్చారు. నా బిడ్డ రాంకుమార్ రెడ్డిని అందరూ ఆశీర్వదించాలని కోరారు.

మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం

కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి టౌన్, మే 1, ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని బంగారుపేటలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాలుగు వేల రూపాయిలు పెన్షన్ ఇస్తామని, చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచితంగా కరెంటు ఇస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అరాచకంగా మారిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడు సిఎం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి. నాగేశ్వరరావు. మాజీ ఏఎంసి చైర్మన్ రాజ

తిరుపతి డివిజన్

బీసీల ఆస్తులను ధ్వంసం చేసిన చరిత్ర జగన్‌ది

తిరుపతి హెల్త్, మే 1, ప్రభాతవార్త

వైకాపా పాలనలో బీసీల పై ఉక్కు పాదం మోపిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదని ఉమ్మడి కూటమి నేతలు టిడిపి నరసింహాయాదవ్, బిజేపి పొనగంటి భాస్కర్, జనసేన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా ముందు వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం పేరుతో పాదయాత్రలో బీసీలను నమ్మించి ముఖ్యమంత్రి పీఠాన్ని మోసపూరితంగా జగన్ ఆక్రమించుకున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించినప్పటి నుంచి బీసీలు అభివృద్ధి చెందారని కొనియాడారు. బీసీల ఆస్తులను ధ్వంసం చేసిన చరిత్ర జగన్‌దన్నారు. బీసీల సబ్ ప్లాన్ నిధుల్ని వైసిపి పక్కదారి మళ్ళించిందన్నారు. టిడిపి పాలనలో బీసీలకు రాజకీయంగా భాగస్వామ్యం చేస్తానని మాట ఇచ్చినట్లే నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని కొనియాడారు. ఈ సమావేశంలో రాజారెడ్డి, సింగం శెట్టి సుబ్బరామయ్య, భాను, రాజేష్ యాదవ్, ఆనంద్, చందు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సంఘంచే 70 మందికి ఉచిత ఒడుగులు

శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని మున్సిపల్ కూరగాయల మార్కెట్ పక్కనే ఉన్న హజరత్ మహాబూబ్‌సుభాహాని చిల్లా నిషాన్ సారధ్యంలో బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఒడుగుల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముస్లింలకు వైకాపా నాయకులకు సత్సంబంధాలున్నాయన్నారు. 26 సంవత్సరాలుగా మహాబూబ్‌సుబహాని చిల్లా నిషాన్ అధ్యక్షులు మీర్జాం సాహెబ్ ఈ కార్యక్రమాలను సామాజిక హితం కోరి నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో 70 మంది పిల్లలకు వెంకటగిరికి చెందిన డాక్టర్లు ఖత్నా నిర్వహించారు. ఏర్పాట్లను సంఘం అధ్యక్షుడు షేక్ మీర్జాన్ సాహెబ్, ముతవల్లి షేక్ మీర్జాన్ సాహెబ్ ఎంఐఎం అధ్యక్షుడు అన్వర్ హుసేన్, టైలర్స్ అసోసియేషన్ జిల్లా నాయకుడు షేక్ చాన్‌బాషా, గోరా,ఖాజీ మున్నా, ఇస్మాయిల్, కలాం, లాల్‌బాషా, ఆసిఫ్‌బాషా, షఫీ తదితరులు పర్యవేక్షించారు.

బిజెపి, వైసిపిని ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధం:

శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని సాగనింపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజనలో కీలకంగా వ్యవహరించిన బిజెపి తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పదేళ్లపాటు పట్టించుకోలేదన్నారు. అంతేకాక హోదాకు సంబంధించి విభజన హామీల అమలుకు సంబంధించి మొదటి ఐదేళ్ళుప రిపాలించిన చంద్రబాబునాయుడు, తరువాత తలవంచిస్తామన్న జగన్మోహన్‌రెడ్డి తన కేసుల మాఫీలో భాగంగా రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కారన్నారు. నేడు ప్రజలు రెండు పార్టీల వంచనలను గుర్తించారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని చింతామోహన్ అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ హామీలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని వివరించారు. ఆయనతో పాటు తేజోవతి, యుగంధర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు అందలం

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త

దళిత సామాజిక వర్గానికి చెందిన తనను గెలిపిస్తే నియోకజవర్గ ఎంఎల్‌ఏగా గెలిపిస్తే అణగారిన వర్గాలను అందలమెక్కిస్తానని విడుతలై చిరుతైగల్‌కట్చి పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి న్యాయవాది పులిపుష్పలత అన్నారు. బుధవారం ఆమె పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో అనాదిగా నిమ్నజాతులు సామాజికంగా రాజకీయంగా అణగదొక్కబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులను, వెనుకబడిన వర్గాలను రాజ్యాంగ, నామినేటెడ్ పదవులకు దూరంగా ఉంచుతున్నారని మండిపడ్డారు. ప్రతిష్టాత్మక శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ, బిసిలకు చైర్మన్ పదవి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంఎల్‌ఏగా గెలిస్తే దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రతి దళితవాడకు స్మశానవాటిక దారిని ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలో నిర్మితమవుతున్న అంబేద్కర్ భవనాన్ని పూర్తిస్థాయిలో ఆధునికీకరించినందుకు రూ.కోటి మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులిశ్రీకాంత్, వీసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెదేపాదే

తొట్టంబేడు, మే 1 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశంపార్టీదే అని దివంగతనేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు ఎంఎల్‌ఏ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని సాంబయ్యపాళెం, తంగేళ్ళపాళెం, శివనాథపురం, తొట్టంబేడు, రౌతుసూరమాల గ్రామాల్లోని ప్రజలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశానికి రాష్ట్ర తెదేపా కార్యదర్శి గాలిచలపతినాయుడు మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడులు, ఎస్సీ వీదిలీప్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ జయచంద్రనాయుడులు విచ్చేశారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశంపార్టీదే అన్నారు. కార్యక్రమంలో జనసేననాయకుడుకొట్టేసాయి, బిజెపినాయకుడు జివి.అమర్నాథ్ పలువురు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కౌన్సిలర్ మృతి

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్టీఆర్‌నగర్‌లోని పురపాలక సంఘ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కౌన్సిలర్, మాజీ ఎంఆర్‌పి దావాల.జయరాం బుధశారం మద్యాహ్నం ఆకస్మికంగా మృతిచెందారు. ఈసందర్భంగా ఆయన మృతికి పలువురు ఉపాధ్యాయులు, రాష్ట్ర నాయకులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నేడు బహదూరుపేట తెట్టు సున్నపు అరుంధతీవాడలోని ఆయన స్వగృహం నందు ఉదయం 10గం.లకు అంత్యక్రియలు ప్రారంభమవుతాయన్నారు.

తెదేపా నుంచి వైఎస్ఆర్‌సిపిలోకి వలసల జోరు

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తెలుగుదేశంపార్టీ నుంచి వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ వలసల జోరు కొనసాగుతోంది. శ్రీకాళహస్తి మండలంలోని పెంకులపాడు, విశాలాక్షినగర్‌కు చెందిన 13మంది తెలుగుదేశంపార్టీ సానుభూతిపరుల కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వినయ్ భాగ్యరాజ్, మీర్జా, మోహన్, ప్రవీణ్, మన్సూర్, అల్లాబక్ష్ రమేష్, వర్మ, పూర్తసాయి, శివ, రవి, కార్తీక్ తదితరులకు ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి ఎంఎల్‌ఏ పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జయరాంయాదవ్, సురేంద్రయాదవ్, లోకేష్, సురేష్, ప్రవీణ్, హనుమంత్, రాజేంద్ర, కూరగాయల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఎంజిఎం ఆస్పత్రిలో ఉచిత వైద్యశిబిరం

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త

కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కార్మికులకు ఎంజిఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో సుమారు 100మంది కార్మికులు పాల్గొన్నారు. ఎంజిఎం వైద్యులు శిబిరంలో పాల్గొన్న వారి ఆరోగ్యానికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేశారు. వారికి అవరమైన పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా అందించారు. ఈ వైద్యశిబిరం సందర్భంగా ఎంజిఎం ఆస్పత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య దృష్ట్యా ఎంజిఎం ఆస్పత్రి స్థాపించినప్పటి నుంచి ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు ఆరోగ్య అవసరాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి ఎంజిఎం ఆస్పత్రి నందు ఉచిత కన్సల్టేషన్ ఫీజు మరియు ఎలాంటి వైద్యపరీక్షలను 50శాతం రాయితీతో వైద్యసేవలు అందిస్తామని వివరించారు. అలాగే ఎంజిఎం ఆస్పత్రిలో 24గంటలు అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ, మరియు పలురకాల ఇన్సూరెన్సు, సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈవైద్యశిబిరంలో డాక్టర్ వివేక్‌చైతన్య(గుండెవైద్యనిపుణులు), డాక్టర్ అర్చన, డాక్టర్ పవన్, డాక్టర్ పార్తీపన్,ఎంజిఎం ఆస్పత్రి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో వాలంటీర్ల రాజీనామాలు

తొట్టంబేడు, మే 1 ప్రభాతవార్త

మండలంలో నలుగురు వాలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. రాజీనామా చేసిన వారిలో కంచనపల్లి యం.యామిని(క్లస్టర్-01), (కె.మునిలక్ష్మి క్లస్టర్-03), కె.జ్యోతి(క్లస్టర్-11), పెద్దకన్నలి కె.మునికుమార్ (క్లస్టర్-03)లు రాజీనామాలు వారి వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేసినట్లుతెలిపారు. వీరిరాజీనామాలను ఆమోదించి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

వైసిపి నుంచి జనసేనలోకి వలసలు

తిరుపతి కార్పొరేషన్, మే 1, ప్రభాతవార్త

పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసిపిని వీడి జనసేనలో చేరికలు కొనసాగుతున్నాయి. వేశాలమ్మ గుడి ఆలయ మాజీ చైర్మన్‌లు అశోక్ కుమార్, కోదండ రెడ్డిలు తమ అనుచరులు 30 మందితో వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోదండ రెడ్డి, అశోక్ కుమార్‌లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోదండరెడ్డి, అశోక్ కుమార్ అనుచరులకి పార్టీ కండువాలు కప్పి జనసేనలోకి ఆరణి శ్రీనివాసులు ఆహ్వానించారు.

టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి

రామచంద్రాపురం, మే 1 ప్రభాతవార్త:

రాష్ట్ర పురోభివృద్ధికై టిడిపికే ఓటు వేసి గెలిపించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి కోరారు. బుధవారం ఆయన నెన్నూరు పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్ని ఉన్నత స్థితిలో చూడాలనేది తన తాపత్రయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, నాయకులు జనార్దన్ చౌదరి, నరశింహారెడ్డి, విజయ్‌కుయమార్ రాయల్, సాయిప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దినేష్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మున్నార్, జాకీర్,పాల్గొన్నారు.

శ్రమైకజీవులు కార్మిక సోదరులకు మే శుభాకాంక్షలు

టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని

చంద్రగిరి, మే 1 ప్రభాతవార్త:



శ్రమైకజీవులు కార్మిక సోదర సోదరీమణులకు టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని కార్మిక దినోత్సవం (మే డే) శుభాకాంక్షలు తెలిపారు. మే డే సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ పురోగతి, ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కార్మికుల కృషి ఎనలేనిదన్నారు. తమ రక్తాన్ని సేదంగా మార్చి దేశ పురోభివృద్ధికై చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్మికులు ఎప్పుడూ తమ సమస్యలపై పోరాడే స్థితి రాకూడదని అన్నారు. చట్టపరంగా కార్మికులకు తమ చట్టాలు సమర్ధవంతంగా అమలు చేయబడాలని ఆకాంక్షించారు.

యువత నిర్మాణానికి తరలిన తెలుగు తమ్ముళ్లు

విజయపురం, మే 1 ప్రభాతవార్త:

నగరిలో బుధవారం నిర్వహించిన యువత నిర్మాణం కార్యక్రమానికి మండలం నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలం నుంచి బస్సులు, వ్యాన్‌ల్లో, ఆటో, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాల్లో తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ యువత లోకేష్ రాజు, కపిల్, ప్రకాష్ యాదవ్, పవన్, సెల్వం, నాగరాజు, సునీల్, జయకృష్ణ, అబ్దుల్ బాషా, వడివేలు, సందీప్, కొండూరు దాము, మురళి, శరత్, శామువేలు, మణి, సుధాకర్‌యాదవ్,జనసేన, బీజేపీ యువత పాల్గొన్నారు.

పన్నూరు ఎస్టీ కాలనీలో వైసీపీకి షాక్

విజయపురం, మే 1 ప్రభాతవార్త:

విజయపురం మండలం పన్నూరు ఎస్టీ కాలనీలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైసీపీ ఎస్టీ సెల్ మండలం ప్రెసిడెంట్ రమేష్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు. గాలి భానుప్రకాష్ వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

ఘనంగా మేడే వేడుకలు

పుత్తూరురూరల్, మే 1 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని మేడే సందర్భంగా పుత్తూరు పట్టణంలో ఆటో యూనియన్, అంబేద్కర్ సర్కిల్ వద్ద శంకు స్టాండ్ వద్ద, ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంకు వద్ద, ఆటో ఏడు స్టాండ్ వద్ద తోరణాలు కట్టి సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఎగురేసి మేడే ఘనంగా నిర్వహించారు. పుత్తూరు ఎల్‌ఐసీలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఎల్ఐసీ కార్యాలయంలో సభ ఏర్పాటు చేసి ఈ సభకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, యూటీఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు, ఎల్ఐసీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి, లక్ష్మణకుమార్‌లు మాట్లాడుతూ గతంలో అమెరికాలోని చికాకు నగరంలో పని గంటలు తగ్గించాలని ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రాణత్యాగం చేసి దానిలో ముచించిన రక్తంతో ఎగురవేసిందే ఎర్రజెండా అని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ అధ్యక్ష కార్యదర్శులు విజయకుమారి, మునికుమారి, యూటీఎఫ్ నాయకులు మునెయ్య, మునిరత్నం, సీఐటీయూ నాయకులు పి.భాస్కర్, విజయ్, సుబ్రహ్మణ్యం, ఎస్.పురుషోత్తం, ధనంజయలు, బాషా, రమేష్, సతీష్ కుమార్, వెంకటేష్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పల్గొన్నారు. అలాగే పుత్తూరులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ సీనియర్‌నాయకుడు మనీ పాల్గొని కార్మికజెండాను ఎగురవేశారు. పుత్తూరు పట్టణంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో క్యాబిన్ వద్ద జెండా ఆవిష్కరణ టాక్సీ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గోపి, రమేష్, ఉదయకుమార్, కృష్ణారెడ్డి, రవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయకుమార్, గణేష్, మనీ, టాక్సీ వర్కర్స్ యూనియన్ ఆటో వర్కర్స్ నాయకులు పాల్గొన్నారు. అలాగే పుత్తూరులోని పయనీర్ స్పిన్నింగ్ మిల్లులో దివంగత నేత కార్మిక నాయకులు ఎం.గోపాల్‌రెడ్డి కుమారుడు భరత్‌రెడ్డి అధ్యక్షతన మీటింగ్ జరిగింది. పుత్తూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ జయప్రకాష్, కె.టి.ప్రసాద్, సుదర్శన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను అమలు చేయండి - శ్రమ దోపిడీని అరికట్టండి

బుచ్చినాయుడు కండ్రిగ, మే 1 ప్రభాతవార్త:

రాజ్యాంగపరంగా కార్మికులకు కర్షకులకు ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేస్తూ శ్రమ దోపిడీని అరికట్టి కార్మికులకు అండగా ఉండాలని మేడే సందర్భంగా సీపీఐ, మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.రమణయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జెండాలను సీపీఐ కార్యదర్శి కత్తి ధర్మయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.రమణయ్య పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు లేకుంటే అభివృద్ధి లేదని పేర్కొన్నారు. పని గంటల అదనపు చాకిరీలు నుంచి విముక్తి చేసి శ్రామికులను కాపాడాలని కోరారు. సీపీఐ మండల పార్టీ కార్యదర్శులు ధర్మయ్య, సీపీఎం మండల పార్టీ కార్యదర్శి నలుగురి రమణయ్య, బాల గురవయ్య, పలువురు పాల్గొన్నారు.

కేవీబీ పురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

కేవీబీ పురం, మే 1 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కేవీబీ పురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగురవేసి మేడే ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్ హాజరై మాట్లాడుతూ దేశంలోనే కార్మికుల హక్కుల కొరకు నిరంతరం పని చేస్తూ కార్మికుల చట్టాలను సక్రమంగా అమలు కొరకు అటు ప్రభుత్వం మీద కాని, ఇటు పారిశ్రామిక యజమాని యాజమాన్యం మీద కాని పోరాటాలు చేస్తూ నిత్యం కార్మికుల హక్కులను కాపాడుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం పని చేస్తూ ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు శంకరయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్‌నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

కేవీబీ పురం, మే 1 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలంలోని మఠం పంచాయతీకి సంబంధించి డంపింగ్ యార్డు వద్ద బుధవారం గుర్తు తెలియని వృద్ధురాలు(70) మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కేవీబీ పురం ఎస్ఐ షరీఫ్‌ఆధ్వర్యంలో ఏఎస్ఐ లోకనాథం వారి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మీకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వెంటనే కేవీబీ పురం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ 9491074520, ఏఎస్ఐ 8790499783 నెంబర్లకు సంప్రదించాలని వారు తెలిపారు.

మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏపి మెడికల్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట మహేంద్ర మాట్లాడుతూ కార్మికుల కష్టాలు ఆంధ్ర రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్నాయని చాలీచాలని జీతాలతో కుటుంబాలను కాపాడలేక కార్మికులు ఆత్మహ్యాలు చేసుకునే పరిస్థితులు ఎక్కువ అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కస్టాలను గుర్తించి కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు అండగా ఉండాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కార్మికుల దినోత్సవం సందర్భంగా పుట్టా మహేంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివరాం, రాజేష్ రెడ్డి, సురేష్, పురుషోత్తం, గోవర్ధన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రణధీరపురంలో కూటమికి కోలుకోలేని దెబ్బ

-తుంటి సుధాయాదవ్ ఆధ్వర్యంలో భారీ చేరికలు

తిరుపతిరూరల్, మే 1 ప్రభాతవార్త:

తిరుపతి అర్బన్ పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీలో కూటమికి కోలుకోలేని దెబ్బ తగిలింది. వైసిపి నాయకులు తుంటి సుధాయాదవ్ ఆధ్వర్యంలో టిడిపి. జనసేన పార్టీలకు చెందిన దాదాపు 120 మంది నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం తుమ్మలగుంటలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. టిడిపిలో సంవత్సరాలు తరబడి ఉన్నా గుర్తింపు, గౌరవం లేదని, వైసిపి విధి విధానాలు పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరినవారందరికి మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు.

మధుసూదన్‌రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో వైసీపీలో చేరికలు

రేణిగుంట, మే 1 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో రేణిగుంట పట్టణ, పలు ప్రాంతాలు, మరి కొన్ని వార్డులు, తిమ్మయ్యగుంట నుంచి 200 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలు సానుభూతి పరులు వైసీపీలో చేరారు. మాజీ వార్డు మెంబరు ప్రకాష్, రైల్వే కాంట్రాక్టర్ బాబు, రమణ, శీను, ఈశ్వర్, సుజాత, భువనేశ్వరి, ఇంతియాజ్, లాటిఫ్, హుస్సేన్, సుబ్రహ్మణ్యం, చిన్న, మధు, రియాజ్, కిరణ్ రాయల్, రాజ్‌కుమార్, బుజ్జి, లీలా ప్రసాద్, సెన్విల్, పాండు, రాజ, సుదర్శన్, కాళీ, నూకరాజు, రమేష్, జిలాని, ఖాదర్ బాషా, నవాబ్, చిన్నా బాయ్, చైతు, శ్రీను, దీప, మునెమ్మ, సాయి తదితరులు పార్టీలో చేరగా వీరికి ఎమ్మెల్యే వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలువురు మార్వాడీలు, నగల వర్తకులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రేణిగుంట సర్పంచ్ నాగేషం, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ఎంపీపీ సుజాత, డీసీసీబీ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తిరుమలరెడ్డి, వైసీపీసీనియర్‌నేతలు ఎన్నికల పరిశీలకులు నెమలి, పార్థసారథి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయ అడ్వయిజరీ కమిటీ డైరెక్టర్ పన్నీరు కాలువశ్రీధర్, మండల వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, వైసీపీ ముస్లిం మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ అహ్మద్, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు రఫీ ఉల్లా, వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ యువనేత టీడీపీ తీర్థం

రేణిగుంట, మే 1 ప్రభాతవార్త:

వైసీపీ రేణిగుంట పట్టణ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ బొజ్జల సుధీర్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరస్తూ సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయనను రిషితరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, జిల్లా టీడీపీ నేత మునస్వామినాయుడు, రేణిగుంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టీడీపీ పట్టణ యువజన నేత ఎం.జి.రెడ్డి, శ్రీ గంగమ్మ దేవస్థానం శాశ్వత ధర్మకర్త, కమిటీచైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, టీడీపీ సీనియర్‌నేతలు డి.పుష్పనాథం, మునీర్ జ

చిత్తూరు జిల్లాలో 15,63,911మంది ఓటర్లు

- మూడు నెలల్లో పెరిగిన ఓటర్లు 9వేలమంది.. అత్యధిక ఓటర్లు పలమనేరు..పుంగనూరులో !! - గెలుపోటములు డిసైడ్ చేసేది' మహిళా మహారాణులే ' !!

కుప్పం, మే 1 ప్రభాతవార్త : సార్వ త్రిక ఎన్నికలకు సంబంధించి చిత్తూరు జిల్లాలో మొత్తం 15,63,911 మంది ఓటర్లు నమోదయ్యారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఈ ఓటర్ల సంఖ్యే తుది జాబితా. జిల్లాలో మొత్తం 7,70,154మంది పురుష ఓటర్లు ఉండగా మహిళలు 7,93,682మంది, ఇతరులు 75మంది ఉన్నారు. పురుషులతో పోల్చితే మహిళా ఓటర్లు జిల్లాలో ఇరవై మూడు వేల మంది అధికంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో గెలుపోటములను మహిళా మహారాణులే డిసైడ్ చేయనున్నారు.జిల్లాలో అత్యధిక ఓటర్లు కలిగిన నియోజకవర్గాలుగా పలమనేరు, పుంగనూరు తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. మూడో నియోజకవర్గంగా కుప్పం నిలిచింది. గత జనవరి 22నాటికి జిల్లాలో 15,54,712మంది ఓటర్లు ఉండేవారు. అప్పటినుంచి ఏప్రిల్ నెల 15వతేది వరకు కొత్తగా జిల్లాలో దాదాపు తొమ్మిదివేల ఓటర్లు కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు పరిశీలిస్తే కుప్పంలో మొత్తం 2,25,775మంది ఓటర్లు నమోదయ్యారు. వీరిలో పురుషులు 1,12,510మంది కాగా మహిళలు 1,13,247మంది, ఇతరులు 18మంది ఉన్నారు. పుంగనూరులో మొత్తం 2,38,868మంది ఓటర్లకు గాను పురుషులు 1,17,072మంది, మహిళలు 1,21,791మంది, ఇతరులు 5మంది ఉన్నారు. నగరిలో మొత్తం 2,02,574మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 98,537మంది, స్త్రీలు 1,04,029మంది, ఇతరులు 8మంది ఉన్నారు. జి.డి. నెల్లూరు(ఎస్సీ) నియోజకవర్గంలో మొత్తం 2,04,949మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,01,853మంది, మహిళలు 1,03,090మంది, ఇతరులు 6మంది ఉన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో మొత్తం 2,02,850మంది ఓటర్లు నమోదయ్యారు. వీరిలో పురుషులు 98,718మంది, మహిళలు 1,04,101మంది, ఇతరులు 31మంది ఉన్నారు. పూతలపట్టు (ఎస్సీ) నియోజకవర్గంలో మొత్తం 2,20,999మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,08,811మంది, మహిళలు 1,12,181మంది, ఇతరులు 7మంది ఉన్నారు. పలమనేరు నియోజకవర్గంలో మొత్తం 2,67,896మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,32,653మంది, మహిళలు 1,35,243మంది ఉన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోను మహిళా ఓట్లే అధికంగా ఉండడం విశేషం.

నేడు గురుగ్రహం మేషరాశి నుంచి వృషభరాశిలోకి

-శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంకురార్పణ

గురుసంక్రమణ ఉత్సవానికి కలశస్థాపన చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త : గురుగ్రహం మేషరాశి నుంచి వృషభరాశిలోకి ప్రవేశించిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి ఉత్సవం(గురు పెయర్చి) నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వి.నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రాత్రి ఆలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తిస్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు. అంకురార్పణ, వాస్తుశాంతి, కలశస్థాపన, పూర్ణాహుతి, హోమం, నైవేద్య దీపారాధన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నేడు ఉదయం 9గంటల నుంచి సంకల్పం, అష్టోత్తర శతశంఖాభిషేకం, పూర్ణాహుతి, నైవేద్యం, దీపారాధన, అలంకార, సాయంత్రం చందన అలంకారదర్శనం, సహస్రనామార్చన, నైవేద్యం, దీపారాధన, రాత్రి పురవీధుల్లో గురుదక్షిణామూర్తి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని దక్షిణామూర్తిని దర్శించుకోవాలని కోరారు.

గూడూరులో ఘనంగా మే డే వేడుకలు

మే డే సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

గూడూరు, మే 1, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో మేడే వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాండింది. మే డే తోరణాలతో, ఎర్రజెండాలతో, కార్మికులు, కర్షకులు ధరించిన ఎర్ర షర్ట్‌లు, ఆయా ప్రాంతాలు ఎర్రబారాయి, మే డే 139వ దినోత్సవం సందర్భంగా సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణలు కార్మికుల్లో మే డే స్ఫూర్తిని నింపింది. గూడూరు పట్టణంలోని సిఐటియు అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్యాలయంలో భవన నిర్మాణ నాయకులు పుట్టా శంకరయ్య ఆధ్వర్యంలో జజెండా ఎగురవేసి, కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పుట్టా శంకరయ్య మాట్లాడుతూ మతోన్మాదానికి, మనువాదనికి వ్యతిరేకంగా కార్మిక శక్తి అంతా ఏకమవ్వాలని పేర్కొన్నారు. అనంతరం కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అదే విధంగా గూడూరు పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో సిఐటియు ఆటో యూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు ఆటో యూనియన్ ఆద్వర్యంలో పలు సెంటర్‌లో జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా గూడూరు రెండవ పట్టణ పరిధిలోని మాలవ్య నగర్ సెంటర్ నందు మే డే సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కువైట్ బాబు, నాగేంద్ర, శంకర్ రెడ్డి, శివలు ఆవిష్కరించారు. అదే విధంగా ఎస్ఆర్ఏ టాకీస్ ప్రాంతంలో సిఐటియు గౌరవ అధ్యక్షులు జోగి శివకుమార్, రపీలు జెండాను ఆవిష్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గూడూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి సురేష్, బి. చంద్రయ్య, వెంకటరావు, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పుట్టా శంకరయ్య, పామంజి మణి, వెంకటప్ప, ఆర్. శ్రీనివాసులు, శేఖరాచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కళ్యాణోత్సవం -ముగిసిన గంగజాతర

నడివీధిలో పూజలందుకొంటున్న గంగమ్మ

చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త : రంగుల రాట్నమాడుతున్న చిన్నారులు...సామాజిక కార్యక్రమాల్లో యువకులు... బంధువులుఆత్మీయులతో పెద్దలు...ఈ విధంగా పట్టణ ప్రజలు తీరికలేకుండా కనిపించారు. గంగజాతర సందర్భంగా పట్టణంలోని వీధులు, రోడ్లు కిక్కిరిసిపోయాయి. బస్టాండు నుంచి అన్ని వీధులను విద్యుత్ దీపాలతో నింపేశారు. అక్కడక్కడ గంగమ్మ కటౌట్లు వెలిశాయి. చౌడేపల్లి గంగజాతరకు రాష్ట్రంలోనే ఓ వైవిధ్యమైన చరిత్ర వుంది. సాధారణంగా గంగమ్మను ఓ చోటవుంచి పూజలు చేస్తారు. అయితే ఇక్కడ గంగమ్మకు పుట్టినిళ్ళు, మెట్టినిళ్ళు రెండూవున్నాయి. ప్రత్యేకించి అమ్మవారికి కళ్యాణోత్సవం జరుగుతుంది. మ ంగళవారం రాత్రి కుమ్మరివీధిలో వెంకట్రమణ(కుమ్మరి) నడివీధి గంగమ్మను వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన కళ్యాణ గంగమ్మ ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పెళ్ళికుమార్తెగా తీర్చిదిద్దారు. అనంతరం ఇక్కడి నుంచి ఆసాదివాని తిట్లు, మేళతాళాలు, బాణా సంచాలతో అమ్మవారిని చాకలి వీధికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అంతకు ముందే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వివాహ వేదికలో భక్తుల సమక్ష్యంలో మడవలి రాజు గంగమ్మను పెళ్ళాడాడు. ఈ తంతు ఏ గంగజాతరలోను ఉండదు. వివాహమయిన తర్వాత పెద్దగంగమ్మను నడివీధిలోకి తెచ్చి భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున బెస్తవారి ఇంటి నుంచి ఘట్టమకుండ అమ్మవారికి చెలించిన తర్వాత నడివీధి గంగమ్మను భక్తుల సందర్శనార్థం ఉంచారు. మహిళల దీపారాధన జాతరలో హైలెట్‌గా నిలచింది. రాత్రంతా జాగరణవుండి దీపాలు తయారు చేసుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో నాలుగు దిక్కుల్లోని నూతనంగా నిర్మించిన నేతాజీనగర్ నల్ల, కుంటి గంగమ్మ, సంతగేటు బోయకొండ గంగమ్మ, చౌడేపల్లి పెద్దచెరువు మారెమ్మ, గ్రామదేవత చౌడేశ్వరీ అమ్మవార్లను ఆరాధించారు. అర్ధరాత్రి నుంచి మహిళలు దీపారధనకు తరలివస్తుండటంతో వీధులన్నీ దీపాలతో కాంతివంతంగా కనిపించాయి.

నిమ్మకాయల కోసం పోటాపోటీ

పాలసముద్రం,మే 1 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం వనదుర్గాపురం అత్తిమాంజేరి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజ స్వామి ఆలయ బ్రహోత్సవాలలో భాగంగా బుధవారం అర్జున తపస్సు కార్యక్రమంలో నిమ్మకాయల కోసం భక్తులు పోటాపోటీ పడ్డారు.అత్తిమాంజేరి గ్రామంలోని ద్రౌపతి సమేత దర్మరాజ స్వామి ఆలయ బ్రహోత్సవాలలో భాగంగా బుధవారం అర్జున తపస్సు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరు కావడంతో స్థానికంగా కోలాహలం నెలకొంది.కౌరవులతో యుద్ధం చేయడానికి అర్జునుడు పసుపత్రాస్త్రం కోసం చేసే తపస్సు ఆధారంగా ఈ ఉత్సవం చేపట్టారు.అర్జునుడి వేషదారి నరసింహుడి ఉరేగింపుగా తపస్సు వృక్షం వద్దకు తీసుకువచ్చి పూజలు చేశారు.అర్జునుడి వేషదారి పరమేశ్వరుడిని ప్రార్థిస్తు పద్యాలు పాడుతూ ఒక్కోమెట్టు ఎక్కుతూ వృక్షంపై ఎక్కిన అనంతరం తనవెంట తీసుకువెళ్లిన నిమ్మకాయలు క్రిందికి విసరడం జరిగింది.ఈ నిమ్మకాయలను ఇంటి పూజా మందిరంలో ఉంచుకుంటే కోరికలు నిరవేరుతుందన్న నమ్మకంతో ఆ నిమ్మకాయల కోసం పోటీ పడ్డారు.పాలసముద్ర మండల పరిసర గ్రామాలతోపాటు తమిళనాడు నుండి భారీ సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కికరిశాయి.

ఈతకు వెళ్లి వ్యక్తి మృతి!

చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త : వేసవి తాపాన్ని తీర్చుకోనేందకు ఈతకు వెళ్ళి వ్యవసాయబావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేరకు...తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం పాడిపేటకు చెందిన రమేష్‌బాబు(40) చౌడేపల్లి నడివీధి గంగమ్మజాతరకని బంధువుల ఇంటికి వచ్చాడు. ఎండ తీవ్రత అధికంగా వుండటంతో స్థానిక బిసికాలనీకి సమీపంలోని వ్యవసాయబావికి ఈతకని వెళ్ళాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో బంధువులు వెతికగా బావివద్ద అతని దుస్తులు కనిపించాయి. వెంటనే పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చారు. అక్కడి నుంచి వచ్చిన రిస్క్యూటీమ్ సభ్యులు సురేష్‌బాబు, లోకేష్‌రెడ్డి, కేశవులు బావిలో జల్లెడ పట్టారు. చివరకు రమేష్‌బాబు మృతదేహాన్ని వెలికితీశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి మూర్ఛవ్యాధి వున్నట్లు బంధువులు ద్వారా తెలిసింది.

అమ్మవారి సేవలో ఎన్నికల పరిశీలకురాలు కవిత

చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త : శక్తి స్వరూపిణీ బోయకొండ గంగమ్మను పుంగనూరు, మదనపల్లి, తంబళ్ళపల్లి, పీలేరు నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకురాలు కవిత దర్శించుకొన్నారు. ఇఓ చంద్రమౌళి ఆమెను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం, అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

13న అదృష్టం పరీక్షించుకోనున్న 13మంది అభ్యర్థులు !

-కుప్పం అసెంబ్లీ స్థానానికి పెరిగిన అభ్యర్థులు

కుప్పం, మే 1 ప్రభాతవార్త : కుప్పం అసెంబ్లీ (175) స్థానానికి సంబంధించి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో 13మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుండడం విశేషం. ఈసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య 2019 ఎన్నికల్లో పోటీ చేసిన వారి కంటే అధికంగా ఉంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం సెగ్మెంట్ నుంచి తొమ్మిది మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఈసారి ఎన్నికల బరిలో నిలిచిన వారి సంఖ్య 13కు చేరింది.రాజకీయ పార్టీల తరపున ఏడుమంది, స్వతంత్రులుగా ఆరుమంది పోటీ చేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల తేది 13, కుప్పంలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య 13మంది కావడం విశేష ం.

అదృష్టమంటే అదేనప్పా.. వద్దన్నా బిరియానీలు

చేతిలో క్యాష్.. ప్రచారకర్తల్లో హ్యాపీ !!

కుప్పం, మే 1 ప్రభాతవార్త : ఎన్నికల సమయం ఇంకొన్నాళ్లు ఉంటే చాలు .. అంతో ఇంతో సంపాదించుకోవచ్చు.. అప్పుడే ఎన్నికలు దగ్గరపడ్డాయా .. ఇదీ వివిధ పార్టీల తరపున ప్రచారాలు చేపట్టే కార్యకర్తల్లో నెలకొన్న ఆవేదన. ఇందుకు కారణం ఏమిటంటే ప్రస్తుతం రాజకీయ పార్టీలు తమ తమ పార్టీల తరపున ప్రచారాల జోరును కొనసాగిస్తున్నాయి. ఒక్కో నేత బృందాలుగా విడిపోయి తమ తమ అనుచరులు, కార్యకర్తలతో ప్రచారాల్లో నిమగ్నమవుతున్నారు. మధ్యాహ్నం అయితే ప్రచారంలో ఉండే వారికి బిరియానీ తప్పనిసరిగామారింది. ఇక సాయంత్రం ప్రచారం ముగిసి ఇంటికి వెళ్తామన్న సమయంలో చేతిలో ఎవరో ఓ నేత చేతిని తడుపుతారు. ప్రచార పర్వంతో కొంతమందికి ఉపాధి లభిస్తోంది. దీంతో ఇలాంటి వారు ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కొంత నిరాశకు గురవుతున్నారు. ఎన్నికలకు మరికొంత సమయం ఉంటే బాగుండేదని వారి ఆవేదన.

టిడిపిలోకి గల్లా అరుణకుమారి అనుచర గణం

తిరుపతిరూరల్, మే 1 ప్రభాతవార్త: చంద్రగిరి అసెంబ్లీ సీటును ఈసారి ఎలాగైన టిడిపి కైవసం చేసుకోవటానికి అది నాయకుడు నారా చంద్రబాబునాయుడు తనదైనశైలిలో పావులు కదుపుతున్నాడు. స్వంత నియోజకవర్గంలో టిడిపిని బలోపేతం చేయటానికి మిత్ర పార్టీ జనసేనతో కలిసి ఎలాగైన ఈ సారి చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగుర వేయాలనే ఆలోచనలో ఉన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని గెలుపుకోసం చంద్రగిరి అసెంబ్లీ నుండి 3సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి గల్లా సహాయ సహకారాలు తీసుకొంటున్నారు. మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అనుచర గణం అంతా ఈ ఎన్నికలలో టిడిపికి పనిచేసేలా పావులు కదుపుతున్నారు. మాజీ మంత్రితో సన్నిహితంగా ఉన్న పూర్వ ముఖ్య కాంగ్రెస్ నాయకులందరూ ఒక్కోక్కరుగా సైకిలెక్కుతున్నారు. ఇప్పటికే పాకాల, తిరుపతిరూరల్ మండలాలకు చెందిన గల్లా అనుచరులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న విషయం తెల్సిందే.

ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం

తిరుపతి,మే 1 ప్రభాతవార్త: మధుర నేపథ్యగాయకుడు ఘంటసాల విగ్రహానికి బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేశారు. ఘంటసాల తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరంలోని భవానీనగర్‌కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, అక్కిపల్లి మునికృష్ణయ్య యాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పాపద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య ,సురేష్‌స్వామి, చెంగల్‌రావు తదితరులు పుష్పాంజలి ఘటించారు.

కూటమి కొత్త మేనిఫెస్టో జన రంజకం

టిడిపి మహిళా క్షురకుల వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు రాధాదేవి వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షురాలు

తిరుపతి హెల్త్, మే 1 ప్రభాతవార్త : ఎన్‌డిఏ ఉమ్మడి కూటమి నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టో ఆశాజనకంగా ఉందని నాయి బ్రాహ్మణులు కూడా మెచ్చేలా ఇచ్చారని టిటిడి మహిళా క్షురకులు రాధాదేవి కొనియాడారు. బుధవారం రాధాదేవి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ తిరుపతిలో 15 వేల మంది క్షురకులు ఉన్నారన్నారు. దేవాలయాలలో పనిచేసే క్షురకులకు 25 వేల గౌరవ వేతనం ఇవ్వడం హర్షనీయమన్నారు. తాము రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామన్నారు. అనంతరం నాయి బ్రాహ్మణుల నేత బుజ్జి బాబు మాట్లాడుతూ ఉమ్మడి కూటమి పార్టీల తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, బిజేపి తిరుపతి ఎంపి అభ్యర్థి వరప్రసాదులను గెలిపించుకోవడమే లక్ష్యంగా తమ నారీ శక్తి అవార్డు గ్రహీత రాధాదేవి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నట్లు తెలియజేసారు. ఉమ్మడి కూటమి పాలనలోకొస్తే రాధాదేవికి టిటిడిలో బోర్డు సభ్యుగా అవకాశం ఇవ్వాలన్నారు. అలాగే కళ్యాణకట్టలో పనిచేసే వారి సమస్యలను తీర్చాలని తెలియజేసారు.

అధినేత ఆదేశాలను ధిక్కరించిన ఆరుగురు కార్యకర్తలు సస్పెండ్

బుచ్చినాయుడు కండ్రిగ, మే 1 ప్రభాతవార్త: సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం అభ్యర్థత్వాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ అధ్యక్షుడు ఆదేశాలను ధిక్కరిస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతూ ఓ స్వతంత్ర అభ్యర్థికి మద్దతుగా పని చేస్తున్న ఆరు మందిని క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో మనోహర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాలపురం సముద్రాల ఉషారాణి, బుచ్చినాయుడు కండ్రిగ, జి.సత్యనారాయణ కాంపాశెం, రమేష్ ఐటీడీపీ కారణిమిట్ట, మునిసుబ్బయ్య నీర్పాకోట, దామా మునెయ్య, కారకంబట్టు ఈ ఆరుగురు వ్యక్తులు పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. వీరు బుధవారం పార్టీ కార్యకర్తల వద్దకు వచ్చి మేము కూడా తెలుగుదేశం రమేష్‌బాబు కూడా తెలుగుదేశం అని మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని, పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కన్నయ్యనాయుడు , సుధాకర్‌నాయుడు, సుధాకర్‌నాయుడులు మాట్లాడుతూ పార్టీఅధిష్టానం ఆలోచించి అభ్యర్థులు ఎంపికల్లో నిర్ణయానికి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని, కాదని ధిక్కరిస్తే పార్టీనుంచి తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్‌నాయుడు, జడ్పీటీసీసముద్రాల సుధాకర్ నాయుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, వీర రాఘవులు, రమేష్‌బాబు, బాబు, నాయకులు పాల్గొన్నారు.

స్పిన్నింగ్ మిల్లులో ఘనంగా మే డే

మే డే జరుపుకుంటున్న దృశ్యం

పుత్తూరు, మే 1 ప్రభాతవార్త : స్థానిక పయనీర్ స్పిన్నింగ్ మిల్లులో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇ.రవినాయుడు ఆధ్వర్యంలో బుధవారం మే డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సంపద సృష్టిలో కార్మికులు తమ శక్తిని ధారపోస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, సుధాకర్, మునివేలు, వెంకటేష్, పరమేశ్వరమంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, దాసరి విజయ్‌చౌదరి, ప్రవీణ్, శంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రుయాలో మేడే దినోత్సవ వేడుకలు

తిరుపతి హెల్త్, మే 1 ప్రభాతవార్త : తిరుపతి రుయా ఆసుపత్రిలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు హరినాథ్ రెడ్డి ఏటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికుల కష్టాల్ని గుర్తు చేస్తూ 44 చట్టాలని నాలుగు కోట్లుగా కుదించడం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగదని కార్మిక వర్గం రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీకి ఆంధ్ర రాష్ట్రంలో కార్మికులు, బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ రవి ప్రభు, ఆర్ఎంఓ హరికృష్ణ, ఏపి మోడల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్టా మహేంద్ర, కిషోర, అలివేలు, ట్రెజరర్ పురుషోత్తం, సునీల్, రూపాదేవి, వరలక్ష్మి, మీనా, సులోచన, దొరస్వామి, వాసు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ అండగా ఉంటా..సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, మే 1 ప్రభాతవార్త : లారీ, ఆటో, ఇతర కార్మికులకు, వారి కుటుంసభ్యులకు అందరికీ అండగా ఉంటానని బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. మే డే సందర్భ ంగా పట్టణంలోని ఎన్టీఆర్ కార్యాలయంలో టిఎన్‌టియుసి అధ్యక్షులురవీంద్రనాయుడు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ కార్మికులకు అండగా ఉంటుందని వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారన్నారు.అనంతరం కార్మికులను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి పార్లమెంటు అధ్యక్షులు జయరాంరెడ్డి, చౌదరి, సుబ్బయ్య, ఆర్ముగం, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అటవీ శాఖ కార్యాలయం వద్ద గిరిజనుల ధర్నా

అటవీ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గిరిజనులు

వెంకటగిరి టౌన్, మే 1 ప్రభాతవార్త : గిరిజనులను అక్రమంగా అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేశారని వెంకటగిరి అటవీశాఖ కార్యాలయం వద్ద గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ధర్నా చేశారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని నినాదాలు చేశారు. గిరిజనులను అటవీ శాఖ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వెంకటగిరి అటవీ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మమ్మల్ని కూడా అరెస్టు చేయాలని గిరిజనులు కార్యాలయంలో ప్రయత్నం చేయగా సిబ్బంది అడ్డుకున్నారు.దక్కిలి మండలం మోపూరు ప్రాంతంలో ఉన్న అటవీ భూములను ఇతర కులస్తులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటుండగా అటవీ శాఖ అధికారులు పట్టించుకోకపోగా అర్ధరాత్రిలో అటవీ శాఖ అధికారులు వచ్చి గిరిజనుల మీద దాడి చేసి అరెస్టు చేశారని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెంచలయ్య తెలిపారు. గిరిజనులు అంటే అటవీ శాఖ అధికారులకు చులకనగా ఉందని విమర్శించారు. అడవులను కాపాడేది గిరిజనులేనని తెలిపారు. అటవి భూముల్లో ప్రవేశించినందువల్లే వారిపై చర్యలు తీసుకుంటామని రేంజర్ రాజేంద్రప్రసాద్ వారికి తెలిపారు. అటవీ భూములు ఆక్రమిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు.

ఈవిఎంల రెండవ విడత పరిశీలన

ఇవిఎంల ర్యాండమైజేషన్ చేపడుతున్న దృశ్యం

చిత్తూరు,మే 1 ప్రభాతవార్త: ఈవిఎంల రెండవ విడత పరిశీలన ప్రక్రియను జాయింట్ కలెక్టర్,చిత్తూరు అసంబ్లీ నియోజకవర్గ ఆర్ఓ పి.శ్రీనివాసులు బుధవారం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో చిత్తూరు అసంబ్లీ నియోజకవర్గనికి సంబంధించి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు,రాజకీయ పార్టీల సమక్ష్యమంలో ఈ కార్యక్రమం చేపట్టారు.గతంలో జిల్లా కేంద్రం చిత్తూరులోని ఈవిఎం గోదాము నందు మొదటి విడతగా కంప్యూటర్ల ద్వారా పరిశీలన చేసి చిత్తూరు అసంబ్లీ నియోజకవర్గనికి,దాని పరిధిలోని పార్లమెంటు నియోజకవర్గనికి సంబందించి కేటాయించిన ఈవిఎంలను పరిశీలించడం జరిగింది.చిత్తూరు అసంబ్లీ నియోజకవర్గ పరిధిలో 226 పోలింగ్ కేంద్రాలకు సంబందించి ఈవిఎంలను రెండవ విడతగా కంప్యూటర్ ద్వారా పరిశీలన,బ్యాలెట్ యూనిట్,226 వివి ప్యాడ్‌లను అభ్యర్థులు,ఏజంట్ల సమక్ష్యంలో 6 సార్లు కంప్యూటర్ ద్వారా పరిశీలన చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం,బియులు,సియులు,వివి ప్యాడ్‌లు 20శాతం రిజర్వులో ఉంచడం జరిగింది.అనంతరం జిల్లా ఈవిఎం గోదాము నుండి పివికేన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భద్రపరచి బియులు,సియులు,వివి ప్యాడ్‌లను పోలింగ్ కేంద్రాల వారిగా స్ట్రాంగ్ రూమ్‌